# లక్ష్మిదేవి అలంకరణలో దుర్గమ్మ

## రూ.3.21 లక్షల నగదుతో అమ్మవారి అలంకరణ

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 26



పెద్దవంగర మండలంలోని ఉప్పెరగూడెం గ్రామంలో తెలంగాణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం అమ్మవారికి ఘనంగా లక్ష్మి దేవిగా అలంకరణ జరిగింది. రూ 3.21 లతో అలంకరించి, ఆలయ ప్రధాన అర్చకులు రాకేష్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవానీ మాలలో ఉన్న దీక్షాధారులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో తీర్థప్రసాదాలను అందజేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి పూజలు చేసి, తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆమెను పూజించడం వల్ల దరిద్రం, దుఃఖాలు తొలగిపోయి సకల శుభాలు కలుగుతాయన్నది భక్తుల నమ్మిక. లోక స్థితికారిణిగా ధన, ధాన్య, ధైర్య, విజయ, విద్య, సౌభాగ్య, సంతాన, గజలక్ష్ములుగా వరాలు ప్రసాదించే అష్టలక్ష్మి సమష్టి రూపమైన అమృత స్వరూపిణి మహాలక్ష్మీదేవిగా దుర్గమ్మను దర్శించుకోవడం సంప్రదాయం.

అమ్మవారిని మహాలక్ష్మి రూపంలో అర్చిస్తే ధన , కనక, వస్తు, వాహన ప్రాప్తి కలుగుతుందని, సుఖ సంతోషాలు చేకూరుతాయనీ విశ్వాసం. కార్యక్రమంలో ఆలయ సేవా ప్రతినిధులు దుంపల సమ్మయ్య, వేముల రఘు, దుంపల శ్యాం, బైన రఘుపతి, యూత్ అధ్యక్షుడు నీలం సాంబయ్య, ప్రధాన కార్యదర్శి బైన అనిల్, కళ్యాణ్, అనిల్, ఈశ్వర్, దుంపల అశోక్, డీలర్ వెంకన్న, వేణు, రాకేష్, బైన రాము తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం నేత పుట్ట ఆంజనేయులు సతీమణి వరలక్ష్మి ఆకస్మిక మృతి



### -వరలక్ష్మి భౌతికకాయం మెడికల్ కళాశాలకు అప్పగింత

### -ఆంజనేయులు కుటుంబ సభ్యులను ఓదార్చిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన సిపిఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పుట్ట ఆంజనేయులు సతీమణి కామ్రేడ్ వరలక్ష్మి గురువారం అర్ధరాత్రి ఆకస్మిక మృతి చెందారు.

వరలక్ష్మి అకాల మరణం చెందడంతో ఆమె కుటుంబ సభ్యులతో పాటు సిపిఎం నాయకులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ వనపర్తికి చేరుకొని కామ్రేడ్ వరలక్ష్మి మృతదేహంపై పుష్పగుచ్చం ఉంచి ఘనంగా నివాళులర్పించారు.

అలాగే పుట్ట ఆంజనేయులు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. వరలక్ష్మి ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిన బూనారు. ఆ తర్వాత జన విజ్ఞాన వేదిక చొరవతో వైద్య విద్యార్థుల పరిశోధన కోసం వరలక్ష్మి మృతదేహాన్ని వనపర్తి మెడికల్ కళాశాలకు అప్పగించారు.



# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 26

మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని, బానిసత్వాన్ని బద్దలు కొట్టి సమాజానికి చైతన్యాన్ని అందించిన వీరనారి అని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ %ఖూా%., కొనియాడారు..

ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ విజయప్రతాప్, ఎస్.బి, డి.సి.ఆర్. బి సీఐ సత్యనారాయణ, ఎస్.ఐ వెంకన్న జితేందర్, ఆర్.ఎస్.ఐ శేఖర్,డిపివో అధికారులు సిబ్బంది, కార్యాలయ సిబ్బంది ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకలు సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు సాక్ష్యాలు : ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమైన వనపర్తి జిల్లాలో బతుకమ్మ సంబరాలు వాడ వాడల ఘనంగా జరుగుచున్నాయని శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు.

శుక్రవారం సాయంత్రం ఐ.డి. ఓ.సి ప్రాంగణంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి సందర్శించారు. తీరొక్క పువ్వులతో ముస్తాబు చేసిన బతుకమ్మ ప్రతిమకు పూజలు చేసారు. వైద్య ఆరోగ్య శాఖ మహిళా ఉద్యోగులు బతుకమ్మ చుట్టూ బొడ్డెమ్మలు వేసి ఆటలు ఎంతో ఆకర్షించాయి. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్, డా. శ్రీనివాసులు, డా. పరిమళ, డా. రియాశ్రీ, వైద్య మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

